ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 01.02.2025 సమయం 15.00 గంటలు

ముఖ్యాంశాలు

1. ఏడాదికి 12లక్షల రూపాయలలోపు ఆదాయం పొందేవారికి ఆదాయపు పన్నును పూర్తిగా మినహాయిస్తున్నట్టు ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.
2. పుస్తక పఠనం పరివర్తనాత్మక అనుభవమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అభిప్రాయపడ్డారు..
3. విస్తారమైన తీరప్రాంతాన్ని రక్షించడంలో తీరప్రాంత రక్షక దళం అసమాన ధైర్యసాహసాలు, అంకితభావం ప్రదర్శిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు.
4. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న అన్ని ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**BUDGET-IT**

ఏడాదికి 12లక్షల రూపాయల లోపు ఆదాయం పొందేవారికి ఆదాయపు పన్నును పూర్తిగా మినహాయిస్తున్నట్టు ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ ప్రకటన ప్రకారం 75 వేల రూపాయల స్టాండర్డ్ డిడక్షన్ ను కూడా కలిపితే 12 లక్షల 75 వేల రూపాయల వరకు ఎటువంటి పన్ను ఉండదు. అలాగే కొత్త ఆదాయపు పన్ను విధానంలో శ్లాబులను మార్చారు. 4 లక్షల రూపాయల వరకు ఎటువంటి పన్ను ఉండదు. 4 లక్షల నుంచి 8 లక్షల రూపాయల వరకు 5శాతం, 8 నుంచి 12 లక్షల వరకు 10 శాతం, 12

నుంచి 16 లక్షల వరకు 15 శాతం, 16 నుంచి 20 లక్షల వరకు 20 శాతం, 20 నుంచి 24 లక్షల వరకు 25 శాతం, 24 లక్షల రూపాయల పైనా 30 శాతం పన్ను ఉంటుందని ఆర్థిక మంత్రి వివరించారు.

**సౌండ్ బైట్ ... నిర్మలా సీతారామన్**

**PM BUDGET:**

కేంద్ర బడ్జెట్ పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకే బడ్జెట్ రూపొందించామని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ పెట్టుబడులకు ఊతం ఇస్తుందని ప్రధానమంత్రి తెలిపారు.

బైట్

**AMIT SHAH-BUDGET**

వికసిత భారత దేశ ప్రయాణానికి కేంద్ర బడ్జెట్ ఒక బ్లూ ప్రింట్ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రైతులు, పేదవారు, మధ్యతరగతి, స్టార్టప్, పెట్టుబడులు  సహా అన్ని వర్గాల ప్రయోజనాలనూ బడ్జెట్ నెరవేరుస్తోందని సామాజిక మాధ్యమ పోస్టులో మంత్రి అభిప్రాయపడ్డారు. స్వయం సమృద్ధి దిశగా దేశం ఎదిగేందుకు బడ్జెట్ దోహదపడుతుందని పేర్కొన్నారు.

**REACTIONS:**

కేంద్ర బడ్జెట్ పై వివిధ రంగాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐఐ ప్రతినిధి రామకృష్ణ మాట్లాడుతూ...

**బైట్**

**NEW DELHI WORLD BOOK FAIR**

పుస్తక పఠనం పరివర్తనాత్మక అనుభవమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీలో ప్రపంచ పుస్తక ప్రదర్శనను ఈ మధ్యాహ్నం ప్రారంభించిన అనంతరం రాష్ట్రపతి ప్రసంగించారు. వేర్వేరు భాషా సంస్కృతుల గ్రంథ పఠనం వివిధ మతాలు, సంస్కృతుల మధ్య వారధిగా ఉపకరిస్తుందని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. పిల్లల్లో పఠనాభిలాషను పెంచాలని పిలుపునిచ్చారు. నేషనల్ బుక్ ట్రస్ట్, కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ గత ఐదు దశాబ్దాలుగా పుస్తక ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా నేషనల్ బుక్ ట్రస్ట్ డైరెక్టర్ యువరాజ్ మాలిక్ ఆకాశవాణితో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఈ ప్రదర్శనలో రష్యా ప్రధాన ఆకర్షణ కేంద్రంగా ఉందని చెప్పారు.

**PM-INDIAN COAST GUARD**

ఈరోజు భారతీయ తీరప్రాంత రక్షక దళం - ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆవిర్భావ దినోత్సవం. దేశ విస్తారమైన తీరప్రాంతాన్ని రక్షించడంలో ధైర్యసాహసాలు, అంకితభావం ప్రదర్శిస్తున్న తీరప్రాంత దళాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. సముద్ర భద్రత నుండి విపత్తు ప్రతిస్పందన వరకు, స్మగ్లింగ్ నిరోధక కార్యకలాపాల నుండి పర్యావరణ పరిరక్షణ వరకు, భారత తీర రక్షక దళం దేశ సముద్రాలకు బలీయమైన సంరక్షకుణ కల్పిస్తోందన్నారు. తీరప్రాంత జలాలు, ప్రజల భద్రతకు ఈ దళం భరోసా ఇస్తుందని సోషల్ మీడియా పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు.

**REV. BUDGET**

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న అన్ని ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. లోక్ సభలో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రతిపాదిత బడ్జెట్ చర్యలు 10 విస్తృత రంగాలపై దృష్టి సారించాయని చెప్పారు. ఈ బడ్జెట్ అందరినీ కలుపుకొని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి పేర్కొన్నారు. 'వికసిత భారత్' కోసం మన ఆకాంక్షల ఆధారంగా ఈ బడ్జెట్ వృద్ధిని వేగవంతం చేయడానికి అంకితం చేసినట్టు

నిర్మలా సీతారామన్ తెలిపారు. వృద్ధిని ప్రోత్సహించడానికి ఇది ఒక ప్రత్యేకమైన అవకాశంగా భావించి, రాబోయే 5 సంవత్సరాలలో ఉపాధి ఆధారిత అభివృద్ధిని ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె చెప్పారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భరతను సాధించడానికి ప్రభుత్వం 6 సంవత్సరాల మిషన్‌ను ప్రారంభిస్తుందని చెప్పారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్‌ను కూడా ప్రారంభిస్తామని ఆమె ప్రకటించారు.

## FINANCE MINISTER

దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ధన్ ధాన్య కృషి యోజనను ప్రవేశపెట్టనున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకం వల్ల 17 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆమె చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆమె చెప్పారు. స్టార్టప్ లకు 20 కోట్ల రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా 36 శాతం ఉత్పాదకత సాధిస్తామన్నారు. సూక్ష్మ సంస్థలకు ప్రత్యేక క్రెడిట్ కార్డులు అందిస్తామన్నారు. కిసాన్ క్రెడిట్  రుణాలను పెంచనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. పోస్టల్ రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. లాజిస్టిక్ వ్యవస్థగా పోస్టల్ శాఖను రూపుదిద్దనున్నట్లు పేర్కొన్నారు. రైతులకిచ్చే వడ్డీ రాయితీని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతామన్నారు. 27 కీలక ర గాలకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. బీహార్ లో మకానా రైతుల కోసం ప్రత్యేక బోర్డు నెలకొల్పుతామని పేర్కొన్నారు. కొత్తగా జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ఏర్పాటు చేస్తామన్నారు. భారతీయ భాషా గ్రంధ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. భారతీయ భాషా గ్రంథాలను డిజిటలైజ్ చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో కొత్తగా 50 వేల అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను ఏర్పాటు  చేస్తామని మంత్రి చెప్పారు. అంగన్ వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని చెప్పారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్

సేవలందిస్తామన్నారు. పాఠశాలలో విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**REV. FM-PREZ**

పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఉదయం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రికి ఈ సందర్భంగా రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**PREZ-UDYANOTSAV**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో వార్షిక ఉద్యానోత్సవాన్ని ప్రారంభిస్తారు. అమృత ఉద్యానవనాన్ని రేపటి నుంచి ప్రజలు సందర్శించేందుకు అనుమతిస్తారు. ప్రజలు ఉద్యానవనాన్ని వారంలో సోమవారం మినహా మిగతా ఆరు రోజులు ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సందర్శించవచ్చు. సందర్శకులందరికీ ప్రవేశం, నిష్క్రమణ రాష్ట్రపతి భవన్‌ను నార్త్ అవెన్యూ కలిసే ప్రదేశానికి దగ్గరగా ఉన్న 35వ నెంబరు గేటు నుండి ఉంటుంది. సందర్శకుల సౌకర్యార్థం సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ నుండి 35వ నెంబరు గేటు వరకు ప్రతి 30 నిమిషాలకు ఉదయం 9.30 నుండి సాయంత్రం 6.00 గంటల మధ్య షటిల్ బస్సు సర్వీసు అందుబాటులో ఉంటుంది.